వార్త మెయిన్‌లో

సమరశీల పోరాటాలకు సన్నద్ధం

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 18, నవంబరు 2024 | 8 పేజీలు

కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై
పోరుకు సిద్ధం కండి

- ఈ నెల 26న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-తిరుపతి/వరదయ్యపాలెం: సత్యవేడు సిపిఐ నియోజకవర్గం కౌన్సిల్ సమావేశం వరదయ్యపాలెంలో కత్తి ధర్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యావత్తు ప్రజానీకం పోరాటాలకు సన్నదం కావాలి అని, కూటమి ప్రభుత్వం శరవేగంగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందులో భాగంగానే విద్యుత్ చార్జీల పెంపుదల స్మార్ట్ మీటర్ల ఏర్పాటు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ. రాష్ట్రంలో శరవేగంగా అమలవుతున్నాయని అలాగే ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలుపరిచేందుకు చంద్రబాబు ప్రభుత్వం సిద్ధం కావడంలేదని జగనన్న కాలనీలలో అర్బన్ ప్రాంతాలలో ఇచ్చిన ఒక సెంటు భూమిని రెండు సెంట్లుకు గ్రామీణ ప్రాంతాల్లో ఇచ్చిన ఒకటిన్నర సెంటు భూమిని మూడు సెంట్లుకు మారుస్తామన్న హామీని వెంటనే అమలు పరచాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18న అన్ని సచివాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని

2లో

రామ్మూర్తినాయుడుకి ఘన నివాళి

నివాళులర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మాజీ శాసనసభ్యులు తమ అభిమాన నాయుకుడు రామ్మూర్తి నాయుడు కడసారి చూపుకోసం అధిక సంఖ్యలో రాజకీయ నాయకులు చుట్టుపక్కల ప్రజలు వచ్చిరామ్మూర్తి నాయుడు పార్థదేహంను సందర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని అభిమానులు తెలియజేశారు. ఆదివారం ఉదయం నారావారి పల్లి నందు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు పార్థ దేహాన్ని కడసారి చూపుకోసం నారా రామ్మూర్తి నాయుడు పార్థవదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన ప్రముఖులు మహారాష్ట్ర గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వ ర్, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, చిత్తూరు యం.పి. దగ్గుమళ్ల ప్రసాద్ రావు, చంద్రగిరి, సత్యవేడు, పలమనేరు, చిత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, పూతలపట్టు, నగరి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, కె.ఆదిమూలం, యన్. అమరనాద్ రెడ్డి, గురజాల జగన్మోహన్, బొజ్జల సూదీర్ రెడ్డి, కె.రామకృష్ణ, కె.మురళీమోహన్, గాలి భాను ప్రకాష్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యం.మోహన్ బాబు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు మోహన్, శ్రీనినాధ్ రెడ్డి, ఏ.ఎస్.మనోహర్, చదలవాడ కృష్ణమూర్తి, ఎస్‌సి వి.నాయుడు, ప్రముఖ సినీ ప్రముఖులు రాజేంద్రప్రసాద్, మంచు మనోజ్, నాగ సౌర్య, టిటిడి పాలక మండలి సభ్యుడు బాను ప్రకాష్ రెడ్డి, యంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, చుట్టుపక్కల గ్రామస్తులు నారా రామ్మూర్తి నాయుడు పార్థవదేహాన్ని సందర్శించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చిన్నాన్న అంతక్రియలు జరిపించిన నారా లోకేష్

చిన్నాన్న నారా రామమూర్తి నాయుడు మృతి చెందడంతో నారా కుటుంబంలో పెద్దవాడైన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తన చిన్నాన్న కుమారులు రోహిత్, గిరీష్ లను ఓదార్చి, చిన్నాన్న పార్థీవ దేహం వద్ద ఉంటూ స్థానిక శాసనసభ్యులు పులివర్తి నానికి సూచనలు ఇస్తూ అంత్యక్రియలను నిర్వహించారు. తన తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు తనకు దూరమయ్యాడని బాధతో, సీఎం చంద్రబాబు నాయుడు దుఃఖంతో కృంగిపోయాడు. చివరగా మూడు గంటలకు అంతిమ సంస్కారాలు ప్రారంభమయ్యాయి. అమ్మ అమ్మన్నమ్మ, నాన్న ఖర్జూరపు నాయుడు సమాధుల వద్ద దహన సంస్కారాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రామ్మూర్తి నాయుడు పార్దవదేహాన్ని శవపేటక నుండి తీసి పాడి పై పెట్టి పుష్పాలతో అలంకరించారు, తమ్ముడు రామ్మూర్తి నాయుడు పార్థీవదేహాన్ని దహనం చేసేందుకు తీసుకెళు తుండగా సీఎం చంద్రబాబు నాయుడు, అభిమానులు, ప్రజలు,

2లో

చెట్టును ఢీకొన్న క్యాటరింగ్ ట్రక్కు.. ఇద్దరు మృతి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు శ్రీసిటీ పరిధిలోని ట్రిబుల్ ఐటీ సర్కిల్ సమీపంలో క్యాటరింగ్ ట్రక్కు చెట్టును ఢీకొనడంతో డ్రైవర్ అజయ్ రామ్(42), మనోజ్ సింగ్(52) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ రోడ్డు ప్రమాదం ఆదివారం మధ్యాహ్నం దాదాపు రెండు గంటల సమయంలో సంభవించింది. వివరాలు ఇలా. కెఏఆర్ క్యాటరింగ్ సేవల్లో భాగంగా తడ నుంచి ట్రక్కు వాహనం ద్వారా బిస్కెట్లు, టీ తీసుకొచ్చి శ్రీసిటీ కోబల్కో కంపెనీకి సరఫరా చేసింది. అనంతరం మినీ ట్రక్ తిరుగు ప్రయాణంలో ట్రిబుల్ ఐటీ సర్కిల్ వద్ద మెయిన్ రోడ్డుకు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం ముందుభాగం నుజ్జు నుజ్జు కావడంతో డ్రైవర్ అజయ్ రామ్, మనోజ్ సింగ్ మృతి చెందారు. డ్రైవరు వాహనాన్ని అతివేగంగా నడపడం వల్లే అదుపుతప్పడంతో చెట్టును ఢీకొట్టడం జరిగిందని ఈ సందర్భంగా శ్రీసిటీ ఎస్ఐ హరిప్రసాద్ చెప్పారు. తడలో నడుస్తున్న కేఏఆర్ క్యాటరింగ్ సేవల్లో మృతి చెందిన ఇద్దరు పనిచేస్తున్నారన్నారు. వీరిద్దరూ బీహార్ రాష్ట్రానికి చెందినవారిగా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ పేర్కొన్నారు.

తెలుగు గంగ నీటి విడుదల

8లో

పోరుకు సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి) అలాగే దేశంలో 500 జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ధర్నా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ 26వ తేదీన జరిగే తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా ప్రజానీకం పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించ చాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ తరువాత ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గ ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సత్యవేడు నియోజక వర్గంలో ఎస్‌ఈజడ్ ప్రాంతంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వారికే అండగా ఉండేందుకు ఏఐటియుసి నిర్వహించిన నిర్వహించాల్సిన పాత్ర పై చర్చించడం జరిగింది. సిపిఐ సత్య వేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్ పార్టీజిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాధాకృష్ణ నాయకులు శ్రీరాములు చంద్రశేఖర్ రెడ్డి నాగార్జున అన్నాదురై చంద్రబాబు చంద్ర సుభాష్ సుబ్రహ్మణ్యం మరియు ప్రజాసంఘాల నాయకులు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్తీక మహా దీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తి: టిటిడి

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో నవంబరు 18వ తేదీ రాత్రి నిర్వహించనున్న కార్తీక మహాదీపోత్సవానికి టిటిడి చేపట్టిన విస్తృత ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. హెచ్ డీపీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మహా దీపోత్సవానికి భక్తులు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని టిటిడి కోరుతోంది. ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించ నున్నారు. ఇందులో భాగంగా మహిళలు కూర్చుని దీపాలు వెలిగించేలా దీపపు దిమ్మెలు, నేతి వత్తులు ఏర్పాటు చేస్తున్నారు. మైదానం మొత్తం తివాచీలు, ఒక్కో దీపపు దిమ్మె వద్ద తులసి మొక్కను ఉంచనున్నారు. కార్యక్రమం అనంతరం మహిళలకు ఈ మొక్కలను అందిస్తారు. వేదికను శోభాయమానంగా పుష్పాలతో, విద్యుత్ దీపాలు, వేదిక ఇరువైపులా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సెట్టింగ్ లు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న శ్రీ మహాలక్ష్మీపూజకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. టిటిడి పరిపాలనా భవనం ప్రధాన ద్వారాల నుంచి ఆవరణం మొత్తం అరటి చెట్లు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించనున్నారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మైదానంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తారు.

శ్రీ భూమి నీలాదేవి సమేత శ్రీ శ్రీనివాస కుంభాభిషేకం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలంలోని చిన్న పాండురులో నూతనంగా నిర్మించిన శ్రీభూమి, నీలాదేవి సమేత శ్రీశ్రీనివాస ఆలయంలో మహాసంప్రోక్షణ వేడుకలు ఆదివారం వేడుకగా జరిగింది.. ఉదయం స్వామి, అమ్మవార్లకు భూపాళిసేవ అనంతరం పవిత్ర కలశజలాలతో ఆలయ గోపుర శిఖర కళాశాలను అభిషేకించారు. ఈ పవిత్ర జలాలను భక్తి శ్రద్ధలతో ఒడిసి పట్టుకునేందుకు స్థానికులు విశేష సంఖ్యలో పోటీ పడ్డారు. ఈ జలాలను భక్తులు తమ శిరస్సుపై చల్లుకుని ఆనంద పరవశు లైనారు. ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల టీటీడీ నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు ఆలయ నిర్వాహకులు గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ గురుమూర్తి మాజీ ఎమ్మెల్యే హేమలత, వైకాపా ఇన్చార్జి నూకతోటి రాజేష్ ఆలయ వేడుకలకు హాజరై స్వామి వారి సేవలో పాల్గొన్నారు. తెదేపా నాయకులు పన్నెం నిర్మల్ మల్లినాయుడు, ఆణిముత్యం నందకిషోర్ రెడ్డి, శ్రీను నాయుడు, హరిప్రసాద్ చౌదరి, అజయ్, వెంకటేష్ (భారత్ గ్యాస్), వైకాపా నాయకులు దయాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, చిన్నా పాల్గొన్నారు.

రామ్మూర్తినాయుడుకి ఘన నివాళి

(మొదటి పేజీ తరువాయి) టిడిపి శ్రేణులు, కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించారు. నారావారిపల్లెలో ఆదివారం సాయంత్రం నారా రామ్మూర్తి నాయుడు అంతక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో పోలీసులు గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించి, గాలులోకి కాల్పులు పేల్చి వందన సమర్పణ చేశారు. అంత్యక్రియలను సాయంత్రం నాలుగు గంటలకు రామ్మూర్తి నాయుడు చిన్న కుమారుడు, సినీ నటుడు నారా రోహిత్. తలకొరివి పెట్టించి, పాలు పోశారు. రామ్మూర్తి నాయుడు పార్థీవదేహాన్ని ఉంచిన చితికి నిప్పంటించారు. నారా రామ్మూర్తి నాయుడు అంతిమయాత్రలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి, పోలీసులు, టిడిపి శ్రేణులకు, అభిమానులకు మంత్రి నారా లోకేష్, స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) లు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా కార్తీక వన మహోత్సవం

విశాలాంధ్ర-గంగవరం: పలమనేరు పరిరక్షణ సమితి మరియు ఏపీ ఎన్జీ జీఓ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు కార్యక్రమాన్ని గంగవరం మండలం మామడుగు గ్రామ పరిధి అటవీశాఖ చే నిర్వహించ బడుతున్న గజారామం ఫారెస్ట్ నర్సరీ నందు ఆదివారం నిర్వహించారు. ఇక్కడ ఉన్న ఉసిరి వనం నందు పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుటుంబ విలువలు, సాంప్రదాయాల పట్ల మాటా మంతి కార్యక్రమం నిర్వహించారు. భోజానాల అనంతరం మహిళలకు, పిల్లలకు ఉల్లాసంగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పి పి ఎస్ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్ళై, ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, పీపీఎస్ కార్యదర్శి నరసింహులు, ఎన్జీఓ కార్యదర్శి జయమ్మ, ఉద్యోగ సంఘాల నాయకులు హరి, రమణ, పి పి ఎస్ అందరు కార్యవర్గ సభ్యులు, ఆకుల గజేంద్ర, బోస్, టీచర్ బాలాజి, పి.ఇ.టి. లు జలాల్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తోట వారి కార్తీక మాస దామోదర వ్రతం

సుమంగళి పూజ.. సామూహిక కార్తీక వనమహోత్సవ భోజనాలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలోని దివ్యా రామంలో ఆదివారం తోట కుటుంబాల సామూహిక కార్తీకమాస దామోదర వ్రత పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చక స్వాములు తొలుత కలశ స్థాపన చేసి, గణపతి పూజ, నవగ్రహ శాంతి పూజ నిర్వహించారు. తులసి, ఉసిరి మొక్కలకు నూతన వస్త్రాలను అలంకరించి దామోదర వ్రతం, సుమంగళి పూజ శాస్త్రోక్తకంగా నిర్వహించారు. పూజల అనంతరం తోట కుటుంబాల వారు వనభోజన మహోత్సవం ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన తోట కుటుంబాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు తోట బాలాజీ, తోట అమర్ నాథ్ మాట్లాడుతూ తాము ప్రతి ఏటా ఇలా కలుసుకుంటూ పూజలు నిర్వహిస్తూ భక్తితో సేవాభావంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

అజాత శత్రువుకు అశ్రు నివాళి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన మృతి తెలుగు దేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని పుదిపట్ల సర్పంచ్, టీడీపీ నాయకులు బడి సుధా యాదవ్ అన్నారు. 1994-1996 మధ్య శాసనసభ్యుడిగా రామ్మూర్తి పని చేశారని, నియోజక వర్గానికి ఆయన విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుతూ... ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బడి సుధా యాదవ్ కోరారు. రామ్మూర్తి నాయుడి సేవలను తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని బడి సుధా యాదవ్ తెలిపారు.

హైందవ శంఖారావం కార్యక్రమం

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలం లోని తాల్వాయి పాడు గ్రామం స్వయంభు శ్రీ వీర్లయ్యస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం హైందవ శంఖారావం బహిరంగ సమావేశం జరిగినది, హిందూ దేవాలయాల్లో వచ్చిన విరాళాలు, కానుకలు హిందూ దేవాలయాలకు హిందువులకు మాత్రమే సద్వినియోగం చేయాలి, హిందూ దేవాలయాలలో హిందువులు తప్ప అన్ని మతస్తులకు ఎలాంటి ప్రధానిత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకూడదు, తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇప్పటివరకు ఉన్న హిందూ ఇతర మతస్తులను ఉద్యోగాల నుండి వెంటనే తొలగించాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, బత్తయ్య, చిన్నమ్మ, మనుబోలు గణేష్, వినోద్, అశోక్, గంగాభర్తని శ్రీనివాసులు, కరుణాకర్, ప్రసాద్, బసవ ఆనందం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, సమరస్త సేవ ఫౌండేషన్ కార్యకర్తలు, హిందూ మత వక్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్ బాధిత బాలుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడు రెహమాన్‌కు క్రీస్తు లూథరన్ చర్చి ద్వారా 6 వేల రూపాయలను ఆర్థికసహాయం అందించారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన పర్వీన్ కుమారుడు రెహమాన్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. వారికి క్రీస్తు లూథరన్ చర్చి ద్వారా 6 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

జోరుగా సభ్యత్వ బిజెపి నమోదు

విశాలాంధ్ర-పుత్తూరు: నగిరి నియోజవర్గం పుత్తూరు మండలంలో మండల అధ్యక్షులు శ్రీధర్ మరియు ఎన్నికల అధికారి కైలాసం ఆధ్వర్యంలో మండల కార్యశాల పుత్తూరు మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఆదివారం సభ్యత్వం నమోదు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలం క్రియాశీల సభ్యులు 25 మంది బూత్ కమిటీ అధ్యక్షులు 14 మంది హాజరయ్యారు. మండల సంఘటన పర్వ్ సమావేశం బిజెపి పుత్తూరు మండలం అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం నిన్నటి రోజున ముగియవడం జరిగింది. అందువల్ల ఆదివారం ఉదయం పుత్తూరు మండలంలో మండల కమిటీ శక్తి కేంద్రాలు, బూత్ కమిటీ వెయ్యాలని చెప్పారు. రాబోయే రోజుల్లో భాజపాని పుత్తూరు మండలంలో బలోపేతం చేయాలని భాజపా నాయకులకు కార్యకర్తలకు సూచించడం జరిగింది.

శివ, కన్నప్ప కూడలిలో విద్యుత్ వెలుగులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ ప్రవేశ మార్గాల్లో గల శివ, కన్నప్ప కూడలిలో ముక్కంటి ఆలయ అధికారులు విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేశారు. ఈ కూడళ్లలో ఇంతకు మునుపు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయక పోవడంతో శ్రీకాళహస్తి వాసులతో పాటు ముక్కంటి ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడేవారు. ఈ విషయం తెలుసుకున్న ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మురళీధర్ రెడ్డి ఈ రెండు కూడళ్లలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని తమ సిబ్బందిని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు శివ కూడలి, భక్తకన్నప్ప కూడలిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంతాలు విద్యుత్ దీప కాంతులతో ధగధగ లాడుతోంది. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన ఆలయ అధికారులకు శ్రీకాళహస్తి వాసులు, ముక్కంటి భక్తులు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు.

రేపు పులిపట్ల వైష్ణవి దేవి ఆలయంలో వార్షికోత్సవ విశేష పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పుదిపట్లలో స్వయంభు వైష్ణవి దేవి ఆలయ మొదటి వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణదాత వినోద్ కుమార్ రెడ్డి ప్రధాన అర్చకులు శ్రావణిలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఆలయంలోని వైష్ణవి దేవితో పాటు అభయాంజనేయ స్వామి నాగ భైరవ స్వామి లకు ఉదయాన్నే పంచామృతాభిషేకం అలంకరణ నిర్వహించనున్నట్లు వివరించారు అనంతరం సామూహిక సౌందర్యలహరి లలిత సహస్రనామ స్తోత్రాలు పారాయణం జరుగుతుందన్నారు భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని బాబు అగ్రహారం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు లార్డ్ బేడన్ పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక పెళ్లి మండపం, బేరివారి మండపం, భిక్షాల గోపురం ఇతర ముఖ్య ప్రదేశాలలో ట్రాఫిక్ పై ప్రజల్లో ప్లకార్డులతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని, చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవరచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమీషనర్ పార్వతి స్కౌట్ తనాజ్, సాయికిరణ్, రామ్ సాయి స్కౌట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పట్టాలతో కబ్జా

- చేతివాటం చూపిన అధికారులపై చర్యలకు డిమాండ్
- మీడియా సమావేశంలో సాంబయ్యపాళెం రైతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నకిలీ పట్టాలతో దర్జాగా కబ్జాచేసిన భూములకు సంబంధించిన విషయమై స్పందించి చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారంలో చేతివాటం చూపిన అధికారులపై శాఖాపరమైన చర్యలకు ఆదివారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రైతులు డిమాండ్ చేశారు. తొట్టంబేడు మండలంలోని సాంబయ్యపాళెం గ్రామానికి చెందిన రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అన్నపూర్ణమ్మకు చెందిన పట్టా భూమి సాంబయ్యపాళెం పంచాయతీ నాగప్పనాయుడుకండ్రిగ మజరా గ్రామంలో సర్వే నంబరు 50/10లో 3ఎకరాల 22 సెట్ల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని వెంచర్ గా మార్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ వెంచర్‌లో ఇంటి స్థలాలను కొనుగోలు చేసి నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నారు. వెంచర్ వేయక ముందు అన్నపూర్ణమ్మకు ఈ భూమి దగ్గోలు పోలిరెడ్డి కుమారులు మునిరెడ్డి, లక్ష్మణరెడ్డి, సుబ్బారెడ్డిల నుంచి సంక్రమించిందని చెప్పారు. ఇలా ఐదు సార్లు జరిగిన మార్పులకు సంబంధించిన మూల పత్రాలు కూడా అన్నపూర్ణమ్మ వద్ద ఉన్నాయని తెలిపారు. ఆ రికార్డుల ప్రకారం 50/10లో 3 ఎకరాల 22 సెంట్లు అన్నపూర్ణమ్మకు సంక్రమించింది. ఇన్ని మూలపత్రాల రికార్డు ఉండగా దగ్గోలు మునిరెడ్డి సాంబయ్యపాళెం చెల్లమ్మ పేరుతో 0.50 సెంట్లు నకిలీ రికార్డులతో రిజిస్ట్రేషన్ చేశారని ఇందుకు కొంత మంది రెవెన్యూ అధికారులు తమ సహకారం అందించినట్లు ఆరోపించారు. అలాగే మునిరెడ్డి దొంగ పట్టా సృష్టించి ఒక ఎకరా 50 సెంట్లు తన వారసురాలు సాంబయ్యపాళెం పద్మావతికి బహుమానంగా ఇచ్చినట్లు రెవిన్యూ రికార్డులలో చేర్చడం జరిగిందన్నారు. ఎటువంటి భూమి లేకపోయినా కొంత మంది రెవెన్యూ అధికారుల సహకారంతో గత ప్రభుత్వ హయాంలో నకిలీ రిజిస్ట్రేషన్ ద్వారా పట్టాలు సృష్టించి ఆ భూమంతా తమదేనంటూ దౌర్జన్యానికి వస్తున్నట్లు తెలిపారు.

ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ స్పందించడం లేదని వాపోయారు. ప్రస్తుతం ఆ వెంచర్ లో కొత్తగా హద్దురాళ్లు నాటి తమ సొంతమైనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి ఇరుపక్షాల వద్దనున్న రికార్డులను పరిశీలించి అసలు గుట్టును తేల్చి నకిలీ పట్టాలను, తప్పుడు రిజిస్ట్రేషన్లను రద్దు చేసి బాధితులుగా మిగిలిన 30 మందికి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ముందు అమరణ నిరాహారదీక్షకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు మధు రెడ్డి, దినేష్, రామిరెడ్డి, సుమలత, శివ, బి.చెంచు కృష్ణ నాయుడు, చెంచురెడ్డి, ఓ.వెంకటేశ్వర్లు, రాజేంద్ర, ఓ.ముని కుమారి, సుధాకర్, మునీశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తినాయుడుకి టిడిపి నేతలు నివాళి

విశాలాంధ్ర-గంగాధర్ నెల్లూరు: ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మరణించారు. ఆయన ఫోటోకి ఆదివారం పలువురు టిడిపి నేతలు పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు వెంకటేష్, పార్లమెంట్ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, పలువురు నేతలు పాల్గొన్నారు.

ఉత్తరాది మఠం పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఛైర్మన్

విశాలాంధ్ర -తిరుపతి: ఉత్తరాది మఠం పీఠాధిపతి శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలలోని ఉత్తరాది మఠానికి ఛైర్మన్ దంపతులు ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ దంపతులకు స్వామీజీ ఆశీర్వచనం అందించారు. అనంతరం టీటీడీ సనాతన ధర్మవ్యాప్తిని విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్వామీజీ ఛైర్మన్ కు సూచించారు.

వాకాడు ఎక్సైజ్ శాఖపై అనుమానాలు ఎన్నో

- టాస్క్ ఫోర్స్‌కి కనిపించిన బెల్టు.. ఎక్సైజ్ శాఖకు కనిపించలేదా?
- బెల్ట్ షాపులకు సిఐ సహకారం నిజము కాదా..?

విశాలాంధ్ర-వాకాడు: ప్రభుత్వ మద్యం పాలసీ నిబంధనలను తుంగలో తొక్కుతూ వాకాడు ఎక్సైజ్ శాఖ సీఐ మద్యం సిండికేట్లకు సహకరిస్తూ విచ్చలవిడిగా బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారని మండల ప్రజలలో ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో గ్రామ గ్రామాన మద్యం దుకాణాలు జోరందుకుంటున్నప్పటికీ వాకాడు సీఐగా బాధ్యతలు చేపట్టి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క మద్యం కేసు కూడా నమోదు చేయకపోవడం సీఐపై వస్తున్న ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. అంతేకాదు బెల్ట్ దుకాణాలపై సమాచారం అందించినా సరే సమాచారం ఇచ్చిన వారికి ఆయన చెప్పే సమాధానం వింటే ఔరా అనక తప్పదు మరి. మద్యం దుకాణాలను సొంతం చేసుకున్న సిండికేట్లకు బహిరంగంగానే వత్తాసు పలకడం అందుకు నిదర్శనం. ఒక్క మాటలో చెప్పాలంటే వాకాడు ఎక్సైజ్ సీఐ నిర్లక్ష్య ధోరణికి మండలంలో ప్రభుత్వ మద్యం పాలసీ అభాసు పాలవుతోంది. వివరాలను పరిశీలిస్తే మండల పరిధిలోని గ్రామాలలో పోటీపడి విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. దీనిపై 'విశాలాంధ్ర' దినపత్రిక శుక్రవారం 'వీధి వీధినా బెల్టు' అన్న శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించిన ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది వాకాడు మండలంలో బెల్టు దుకాణాలపై దాడులు

నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో వాకాడు ఎక్సైజ్ సీఐపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడో నియోజకవర్గ పరిధిలో ఉన్న టాస్క్ ఫోర్స్ సిబ్బందికి దొరికిన బెల్టు దుకాణాలు స్థానిక సీఐకి కనిపించలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. సీఐ మౌనం మద్యం సిండికేట్ యజమానులకు కాసులు సమకూరుస్తున్నాయని, తద్వారా సీఐ కమీషన్లకు పాల్పడుతూ మీనమేషాలు లెక్కిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సీఐ వ్యవహార శైలిపై విచారణ చేపట్టి బెల్టు షాపులను నివారించి, ప్రభుత్వ మద్యం పాలసీ ప్రజల్లో అభాసుపాలవకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

రామ్మూర్తి నాయుడుకి సుధీర్ రెడ్డి ఘన నివాళులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దివంగత నేత నారా రామ్మూర్తి నాయుడుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లికి శనివారం చేరుకుని రామ్మూర్తి నాయుడు పార్థివదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

నారా రామ్మూర్తి నాయుడుకి

నివాళులర్పించిన శాప్ చైర్మన్ అనిమిని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు మరణం పట్ల శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రగిరి మండలం నారావారిపల్లిలో బంధుమిత్రుల సందర్శనార్థం ఉంచిన రామ్మూర్తినాయుడు పార్థివదేహానికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి రామ్మూర్తినాయుడు కుటుంబానికి సానుభూతి తెలిపారు.

డైట్‌కు లక్ష 75 వేలు వితరణ చేసిన పూర్వ విద్యార్థులు

- అభినందించిన ప్రిన్సిపల్ శేఖర్

విశాలాంధ్ర-కార్వేటినగరం : జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలోని డైట్ కు 1985-86 సంవత్సరం చదువుకున్న టిటిసి పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆదివారం డైట్లో జరిగిన ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో భాగంగా లక్ష 75 వేలు రూపాయలు డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేఖర్‌కు చెక్‌ని అందించడం జరిగింది. ఈ నగదు డైట్ స్టేజ్ ఏర్పాటు కొరకు ఇచ్చినట్లు పూర్వ విద్యార్థులు కార్య నిర్వాహకులు గాజుల నాగేశ్వరరావు, పైడి ముద్దుల ఆనంద్, ఆర్మాక్ మురగన్, మర్రి శేఖర్, ఎస్.ఎస్ నాయుడు పలువురు తెలిపారు.ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ డైట్ లో చదివిన ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులకు పని చేస్తూ చదువుకున్న పాఠశాలలకు స్టేజి నిర్మాణానికి నగదు వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఒక ఎనిమిది సంవత్సరాల తర్వాత ఆందోళన కలుసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. కార్వేటినగరం డైట్ లో చదివిన నలుగురు విద్యార్థులు అమెరికాలో స్థిరపడడం, ఉపాధ్యాయ సంఘంలో రాష్ట్రంలో పదవుల్లో గాజుల నాగేశ్వరరావు, ఎస్.ఎస్ నాయుడు ఉండడం వల్ల అదృష్టం అన్నారు. ఇదే డైట్ లో చదివి ఇక్కడే యుపి పాఠశాల హెచ్చంగా గాజుల నాగేశ్వరరావు పనిచేయడం, ప్రస్తుతం వాళ్ళ భార్య నిర్మాల కూడా ఇక్కడే చదివి ప్రస్తుతం డైట్ అధ్యాపకురాలుగా పనిచేయడం ఓవరమన్నారు. అదేవిధంగా అనంతపురం, కడప,క ర్నూల్, నెల్లూరు, చిత్తూరు,జిల్లా నుండి పూర్వ విద్యార్థులు ఆనందంగా ఉందన్నారు.

మండల అభివృద్ధికి సహకరించండి

-బోగస్ పాసుపుస్తకాలు,రికార్డులు ఉన్నాయన్న తహశీల్దార్ -పలు శాఖల అధికారులు గైర్హాజరు సర్వసభ్య సమావేశంలో రగడ -ఫ్రీ హెూల్డ్ రైట్‌పై సభ్యుల ఆగ్రహం

విశాలాంధ్ర-వెదురుకుప్పం:మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలని ఎంపీపీ నాగరాణి అన్నారు. ఆదివారం మండలం పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించుకుని అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. సమావేశానికి అనుమతులు లేకుండా గైర్హాజరు అయిన కొన్ని శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలో మండలంలోని బొమ్మయ్యపల్లి, తిప్పినాయుడు పల్లిల పరిధిలో వీధి దీపాలకు వెళ్లే విద్యుత్ లైన్ విద్యుత్తు శాఖ అధికారులు టీడీపీ నాయకుల ప్రోద్బలం తోనే ఆపేసారని స్థానిక సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,ఎంపిటిసి సభ్యులు భాస్కర్ ఆరోపించారు. విద్యుత్ శాఖ ఏఈ రంగనాదయ్య మాట్లాడుతూ అనుమతులు లేకుండా గతంలో లైన్ లాగి అక్రమ కనెక్షన్ ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం ఎస్టిమేషన్ చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామని తెగేసి చెప్పారు. అనంతరం తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ.. మండలంలో బోగస్ రికార్డులు, బోగస్ పట్టాలు అధికంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికే భోగస్ రికార్డులపై 6 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. చెరువులు, కాలువలలో మట్టి తీడ్తున్నారని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. చెరువులు వాటి విషయమై ఇరిగేషన్, సచివాలయ సిబ్బంది చూసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పొలాలకు వెళ్లే దారి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులను వెంటబెట్టుకుని తహశీల్దార్‌ను సంప్రదిస్తే పనులు చెయ్యమని ఎలా చెబుతారని జెడ్పిటిసి సభ్యులు సుకుమార్ నిలదీశారు.ప్రజా ప్రతినిధులు కొందరు దళారీలు ఉన్నట్లు అందువల్ల బాధితులను తామే స్వయంగా సంప్రదించాలని చెప్పామని తహశీల్దార్ వివరించారు.ఇటీవల డికెటి భూముల్ని ఫ్రీ హెూల్డ్ రైట్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిని 60 శాతం బోగస్ ఉండడం వల్ల రద్దుకు సిఫార్సు చేశామని తహసీల్దార్ చెప్పారు.దీంతో పెరుమాళ్లపల్లి ఎంపిటిసి సభ్యులు మాట్లాడుతూ గతంలో పనిచేసిన తహశీల్దార్ లు సిఫార్సుల మేరకే రైతులకు అర్హత కల్పించారు. అయితే మీరు బోగస్ అని ఎలా నిర్ధారిస్తారు అని ప్రశ్నించారు. రైతులు లక్షలు రూపాయిలు వెచ్చించి రిజిస్ట్రేషన్ లు చేయించుకుంటే ఎలా రద్దుకు సిఫార్సులు చేస్తారని మండిపడ్డారు. గతంలో పనిచేసిన వారు తహశీల్దార్లు కాదా అన్నారు. నల్లవెంగణపల్లికి చెందిన కో ఆప్షన్ మెంబెర్ వెంకటేష్ మాట్లాడుతూ 5 సార్లు సర్పంచ్ గా పనిచేశాను.నా భూములనే ఆన్లైన్లో మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయనకే ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితులు ఏంటని సభ దృష్టికి తీసుకొచ్చారు.రెవెన్యూ తీరుపై సభ్యులు మండిపడ్డారు. సమావేశానికి గైర్హాజరు అయిన మత్యశాఖ,అటవీశాఖ,రోడ్డు రవాణా, ఎక్సయిజ్ శాఖ,ఉద్యానవన శాఖ,సిరి కల్చర్ తదితర శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ అమరనాద్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటసుబ్బయ్య, డా సురేఖ,డా రాజేష్, పురుషోత్తం, నాగమణి,శకుంతల, మహేశ్వరరావు, ఇందు తదితర అధికారులు, ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఏపుగా పెరిగిన వరి పంట

విశాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :మండలంలో వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులు అదునుకు వర్షం వస్తే వరి నాట్లుకు సిద్ధం చేసుకునే రైతులు సకాలంలో వర్షం కురువకపోవడంతో వర్షాన్ని నమ్ముకున్న రైతులు వేరే దారి లేక ఆరుతడి పంట కింద ఈ ఏడాది వ్యవసాయం కొనసాగించాలని ఉద్దేశంతో చల్లకం వరి పైరు గత వర్షానికి ముందే రైతులు వేసుకున్నారు. గత వర్షానికి పంట దెబ్బతింటుందన్న భయం రైతుల కలిగింది. చల్లకం వేసుకున్న వరి పంట గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏపుగా పెరగడంతో రైతులు కాస్త ఊరట చెందుతున్నారు. కురిసిన వర్షానికి తెగులు బెడద నుంచి రైతుకు ఉపశమనం కలిగింది. మండలంలో 28 పంచాయతీలో నీటి వనరులు లేని పంట పొలాలు రైతులు పెద్ద ఎత్తున చల్లకం పంట కొనసాగించారు. ప్రస్తుతం తెలుగు గంగ నీరు సమృద్ధిగా ఉండడంతో నారుమడులు ద్వారా నాటే వరి పైరుకు సిద్ధం చేసుకుంటున్నారు.కొన్ని ప్రాంతాల్లో వరిపైరు పొట్ట దశకు చేరుకుంది. ఈ సమయంలో వరిపైరు ఏపుగా ఆరోగ్యంగా పెరగాలంటే ఎరువుల యాజమాన్యం పట్ల రైతులు శ్రద్ధ వహించాలి. సాధారణంగా రబీకాలంలో స్వల్పకాలిక రకాలను సాగుచేస్తారు. పెరుగుతున్న పంటక ఇబ్బడి ముబ్బడిగా ఎరువులు రైతులు వేసుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది వరి చల్లకంపైరు రైతుకు మేలు చేయ కూరే విధంగా పైరు పెరుగుతున్నది. రైతులు కాస్త ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ కాళహస్తి శాఖ గ్రంధాలయంలో

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ కాళహస్తి శాఖ గ్రంధాలయము నందు 57 వ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక హై స్కూల్ విద్యార్థులు 46 మంది వారోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులు స్థానిక ఉపాధ్యాయులు,కవులు కయ్యూరు బాలసుబ్రమణ్యం,పెళ్లకూరు ముని సుబ్బారెడ్డి, పులివర్తి గురునాధం, సులోచన దేవి విచ్చేసి కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. అనంతరం కవులకు సన్మానం చేశారు. వారోత్సవాల సందర్భంగా పిల్లలకు రకరకాల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముంగింపు 20వ రోజున జడ్.పి.బాలుర ఉన్నత పాఠశాల లో బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి లావణ్య, పిల్లలు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర- వాకాడు: మండల పరిధిలోని దుర్గరాజపట్నం నుంచి మల్లాం వెళ్లే రోడ్డు మార్గం పక్కనే అనుమానస్పద పరిస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.

సీఎంకు బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: ఆనారోగ్యంతో మృతి చెందిన సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు దహనక్రియల్లో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆదివారం రేణిగుంట ఎయిర్ పోర్టులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వాగతం పలికారు. చంద్రగిరి నియోజకవర్గంలోని స్వగ్రామం నారావారి పల్లిలో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు జరగనున్నాయి. ఆ మేరకు వచ్చిన సీఎంను సుధీర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మృతికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

నారా రామ్మూర్తినాయుడు భౌతికకాయానికి

నివాళులర్పించిన కోలా ఆనంద్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : నారావారి పల్లెలో నారా రామమూర్తి నాయుడు భౌతకకాయాన్ని కోలా ఆనంద్ సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహారాష్ట్ర గవర్నరు సి. పి. రాధాకృష్ణన్ తో కలిసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆదివారం నారావారి పల్లెలో నారా రామమూర్తి నాయుడు భౌతకకాయాన్ని సందర్శించి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబుని కలసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

నారా రామ్మూర్తినాయుడు చిత్రపటం వద్ద

నివాళులర్పించిన కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు

విశాలాంధ్ర– నాయుడుపేట.: చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామమూర్తి నాయుడుకు స్థానిక తెలుగుదేశం పార్టీ నేత కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు ఆదివారం ఘన నివాళులర్పించారు.రామ్మూర్తి నాయుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కన్నుమూసిన విషయం తెలిసిందే. దీనితో టిడిపి నేతలు కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు నాయుడుపేట పట్టణంలోని బి.ఎం.ఆర్ నగర్ లో ఉన్న కట్టా వెంకటరమణారెడ్డి నివాసం వద్ద నారా రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలనికోరారు.ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తినాయుడు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించకుంటే నిరాహార దీక్షకు పూనుకుంటా

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు

విశాలాంధ్ర–సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించకపోతే నిరాహార దీక్షకు పూనుకుంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల గురవంబాబు స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం అందడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమేష్ నాయుడుతో కలిసి ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రికి పేద రోగులు వస్తున్న వైద్య చికిత్స అందకపోవడం వల్లే ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. డెలివరీ కేసుల్లో కూడా అధికంగా రెఫర్ చేస్తుండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.అయితే దీనిపై జిల్లా ఆరోగ్య ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో పేద రోగులకు వైద్యం అందని ద్రాక్షల మారింది అన్నారు.అంతకు మునుపు ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను బాలగురవం బాబు ఆరాతీసి ఈఎన్టీ డాక్టర్ సోహెల్తో చర్చించారు. ఆస్పత్రిలో గైనకాలజిస్ట్,అనస్తీసియా పోస్టు ఖాళీగా ఉండడంతో ఆపరేషన్లు,రిస్క్ డెలివరీ కేసులను చూడలేకపోతున్నారన్న విషయం ప్రస్తావనకు వచ్చింది.అలాగే కంటి వైద్య నిపుణులు హరిప్రసాద్ విధుల్లో ఉన్న కంటి వైద్య చికిత్సకు సంబంధించి పరికరాలు లేని విషయం గుర్తించారు.ఈఎన్టి డాక్టర్ పని చేస్తున్న వైద్య చికిత్స అవసరమైన పరికరాలు కూడా అందుబాటులో లేని విషయం బయటపడింది. సమస్యలు బయటపడటంతో దీనిపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవంబాబు డిసిహెచ్ఎస్ ఆనందమూర్తిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యలను వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో తిష్టవేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే ఆందోళనకు దిగుతామని ఆయన స్పష్టం చేయడం జరిగింది. తదనంతరం ఆస్పత్రి నుంచి నేరుగా జ్యోతిరావు పూలే పాలు రావు గురుకుల పాఠశాలకు చేరుకున్నారు.వివిధ తరగతులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు.విద్యా బోధన,వసతి,భోజనం,ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలువురు విద్యార్థులకు విష జ్వరాలు వ్యాప్తి చెందడంపై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సురేష్తో ఇటీవల చోటు చూసుకున్న సమస్యలను ప్రస్తావించడం జరిగింది. మరుగుదొడ్లలో పారిశుధ్యలోపం,స్నానపు గదులు పరిశుభ్రంగా లేకపోవడం వంటివి బట్టబయలు అయ్యాయి. ఈ క్రమంలో జ్వరన బారిన పడ్డ విద్యార్థులను బాల గురవంబాబు పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. వీరందరిని బాలుర గురుకుల పాఠశాలలో ప్రత్యేక గదిలో ఉంచి వైద్య సిబ్బంది ద్వారా చికిత్స అందిస్తున్నారు.సంబంధిత ఏఎన్ఎం లతాదేవి, ఎంఎల్హెచ్ పి మేఘన తదితరుల వైద్య బృందం ఎప్పటికప్పుడు విద్యార్థులను పరీక్షించి జ్వర తీవ్రత అనుసరించి మందులను ఇవ్వడంతో ఇప్పుడిప్పుడే విద్యార్థులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘునాథ్,జిల్లా ట్రెజరర్ వేల్ రెడ్డి,మండల ట్రెజరర్ గురవయ్య,టౌన్ ప్రెసిడెంట్ అంజనాడ్,బీసీ వైస్ ప్రెసిడెంట్ మురుగేష్, యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ తమిళ అరసన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

-గుర్తుకొచ్చిన ఆనాటి జ్ఞాపకాలు -ఆటపాటలతో సందడి

విశాలాంధ్ర–కార్వేటినగరం: వారంతా ఒకే కళాశాలలో చదువుకున్నారు. చదువు పూర్తవ్వగానే ఎవరికి వారే ఉపాధ్యాయులుగా వెళ్లిపోయారు. ఎవరు ఏ పాఠశాలలో పనిచేస్తున్నారో, ఎవరు ఎక్కడ స్థిరపడ్డారో ఎవరికి తెలియదు. ఎక్కడో ఒకరో ఇద్దరో అప్పుడప్పుడు కలుసుకుని మాట్లాడుకునేవారు తప్పా పెద్దగా పరిచయాలు లేని వారుగా మారిపోయారు.ఇంతలో ఒక ఫోన్ కాల్ తమ టీటీసీ కళాశాల జ్ఞాపకాలను గుర్తు తెచ్చింది. ఓరేయ్ నేనురా నీ టీటీసీ స్నేహితుడు గాజుల నాగేశ్వరరావును. మనం కలసి చదువుకున్న డైట్ కళాశాలలో అప్పటి స్నేహితులతో మళ్లీ కలుసుకోవడానికి ఏర్పాటు చేస్తున్నాం. నువ్వు తప్పకుండా రావాలి అన్న మాట విని ఇటు నరసింహులు(బీపీ ఎస్బిఐ మేనేజర్) ఒక్కసారిగా 16 ఎళ్ల పిల్లాడిలా మారిపోయాడు. అరే నాగేశ్వరరావు నువ్వా.. ఎన్నాళ్లు అయిందిరా నీతో మాట్లాడి.. మళ్లీ మాట్లాడుతానని గానీ, కలుస్తామని గాని ఊహించ లేదు. ఈ ఫోన్కాల్తో నాకు ఎక్కడ లేని ఆనందం వచ్చిందిరా తప్పకుండా అందరం కలుసుకుందాం అంటూ వారి మధ్య సాగిన సంభాషణ అనంతపురం, నెల్లూరు, కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాలో ఎక్కడెక్కడో ఉన్న వారందరినీ ఒకటిగా చేసింది. 38 ఏళ్ల తరువాత మళ్లీ డైట్లో విద్యార్థులుగా మారి పోయారు. ఆంధ్రరాష్ట్రంలోనే డైట్ కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న కార్వేటినగరం డైట్ కళాశాలలో 1985–86 విద్యా సంవత్సరంలో టీటీసీ చదువుకున్న విద్యార్థులు ఆదివారం డైట్ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పట్లో 100 మంది విద్యార్థులు కలిసి ఒక్క సంవత్సరంపాటు టీటీసీ చదువుకున్నారు. వీరిని ఇన్నేళ తరువాత ఒకటి చేయాలని ఉద్దేశంతో కార్వేటినగరానికి చెందిన అప్పటి టీటీసీ ఛాత్రోపాధ్యాయులు గాజుల నాగేశ్వరరావు శేఖర్, ఆనంద్ మురుగన్ స్నేహితుల వివరాలని సేకరించి వారిని ఒకటి చేసే ప్రయత్నంలో విజయం సాధించారు. చివరకు 80 మందిని కలుసుకునేలా చేయగలిగారు. 38 సంవత్సరాల తరువాత డైట్ కళాశాలలో కలుసుకోవడంతో వీకీ ఆనందానికి అవధుల్లేవు. ఆనాటి మధుర క్షణాలను మళ్లీ గుర్తు చేసుకున్నారు. చదువుకున్న కళాశాలలో చదువులు చెప్పిన గురువుల ఒడిలో ఒదిగి పోయారు. ఆటల పాటలతో సందడి. చేశారు. చివరిగా గురువులను సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. అలాగే. అలాగే విద్యాబోధనలు అందించి మృతి చెందిన గురువుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే పూర్వ విద్యార్థులు కళాశాల ఆవరణంలో స్టేజీ నిర్మాణానికి రూ. 1.75 లక్షల మెగా చెకున్ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్కు అందించారు.

జ్ఞాపకాలు పంచుకున్నాం

ఎప్పుడూ కొట్టుకుంటూ.. తిట్టుకుంటూ.. ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకుంటూ గడిపిన కళాశాల జ్ఞాపకాన్ని మళ్లీ గుర్తుకు తెచ్చుకున్నాం. మా జీవన పోరాటం, కుటుంబ విషయాలను ఒకరికొకరు చెప్పుకున్నాం. అందరం ఎవరి దారిన వారు వృత్తి రీత్య విడిపోయి వెళ్లాక మాకు జరిగిన సంఘటనలను చెప్పుకుని ఆనందాన్ని పంచుకుంటుంటే ఎంతో చెప్పలేని అనుభూతికి లోనయ్యాం బి.నరసింహులు, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్, మదనపల్లి

-ఇదో కొత్త అనుభూతి

ఇది మాజీవితాల్లో కొత్త అనుభూతి, అనుబంధంగా మిగిలిపోతుంది. ఎప్పుడో 38 ఏళ్ల క్రితం డైట్ కళాశాలలో టీటీసీ శిక్షణ పొంది ఎవరిదారిన వారు వెళ్లిపోయిన మేము ఇలా ఇన్నేళ్ల తరువాత ఒక్కటవ్వడం చాలా సంతోషంగా ఉంది. వయసు మీదపడుతోంది. మనవళ్లు, మనవరాళ్లు ఆడుకునే సమయంలో మళ్లీ మేము కలుసుని చిన్న పిల్లలుగా మారి పోయాం. ఈ ఆనందం కొన్ని కోట్లు ఖర్చుపెట్టినా కొనలేంగాజుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడి సంపాదకులు, కార్వేటినగరం.

సభ్యత్వం నమోదు కాని బూతులలో జరిగేలా చూడండి

విశాలాంధ్ర- సత్యవేడు: ఇప్పటివరకు సభ్యత్వం నమోదు కాని బూతులను గుర్తించి సభ్యత్వం జరిగేలా చూడాలని బిజెపి మండల ఆర్ఓ నరేంద్ర రెడ్డి కోరారు.ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు మునిప్రతాప్ ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల కార్యాచరణపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్వో నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగిర పరచాలన్నారు. తదనంతరం క్రియాశీలక సభ్యత్వానికి అర్హత సాధించినవారి వివరాలు తెలుసుకోవడం, బూత్ కమిటీ ఏర్పాటు గురించి సూచలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ముని కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి వాసు, నాయకులు వెంకటేశులు, శేఖర్, కోటేశ్వరరావు, కుమార్, సుందరం, బాలరాజ్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలయ్యాయి. పాకాల మండలం కే వడ్డేపల్లి గ్రామపంచాయతీ లింగంపల్లి హరిజనవాడకు చెందిన సావిత్రమ్మ ఆదివారం ఉదయం తన ఇంటి నుండి అచ్చమ్మ అగ్రహారం లోని చర్చికి వెళుతుండగా పాకాల ట పెనుమూరు రహదారిపై స్కూటర్ వేగంగా ఆమెను ఢీ కొంది. ఆమెను ఢీకొన్న స్కూటరిస్టు బండి ఆపకుండా వేగంగా వెళ్ళిపోయాడు. ఈ ప్రమాదంలో వృద్ధురాలు చెయ్యి విరిగి గాయాలపాలైంది. ఈ సంఘటనపై బాధితురాలు పాకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

తాగునీటి ట్యాంకు మరమ్మత్తులకు
నిధులు లేవంటున్న సర్పంచ్

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని రామభద్రపురం పంచాయతీ లో బుచ్చన్న కండిగ అదొక చిన్న గ్రామం, సుమారు ఇరవైఐదు కుటుంబాలు గల ఈ గ్రామానికి పదివేల లీటర్ల త్రాగునీటి వాటర్ ట్యాంకును ఏర్పరిచి సుమారు ముప్పై సంవత్సరాలు కావస్తుంది, ఈ గ్రామంలో కరెంటు ఉన్నంత సమయం బోరు మోటర్ వేస్తేనే గ్రామానికి త్రాగునీరు కారణం ఈ వాటర్ ట్యాంకు అడుగున ట్యాంకును శుభ్రపరచుటకు అమర్చినటువంటి గేటు వాలు పోవడంతో ట్యాంకు లో పడే నీళ్లు పడినట్లుగానే వెలుపలకు వృధగా పోతూ ఉంటాయి, ఈ సమస్య గత రెండు సంవత్సరములుగా ఉన్నది, గ్రామస్తులకు తగిన త్రాగునీరు కొరతతో పాటు ట్యాంకు పరిసర ప్రాంతం చెట్ల పొదలతో దుర్భరంగా తయారైంది, సంబంధించిన సర్పంచిని గేటు వాలు మరమ్మత్తు మరియు ట్యాంకు పరిసర ప్రాంతాల శుభ్రపరచమని గ్రామస్తులు కోరగా పంచాయతీలో నిధులు లేవంటూ చేతులెత్తేసిన సర్పంచి. ఇకనైనా ఉన్నతాధికారుల స్పందించి ఈ త్రాగునీటి ట్యాంకును మరమత్తు చేసి పరిసర ప్రాంతాలను శుభ్రపరచవలసిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తిరుపతి రూరల్ మహాసభ ఆదివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో కే.సుమన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. జయచంద్ర మాట్లాడుతూ తిరుపతి రూరల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వైఫల్యం,రూరల్ ప్రాంతంలో ప్రభుత్వ భూములు అన్ని కూడా కబ్జా గురవుతున్నాయి.అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు అదేవిధంగా చెరువులు, కుంటలు వాగులు, వంకలు, ఆక్రమణ గురవుతున్న అధికారులు గానీ, ప్రభుత్వం గానీ వాటిని పరిరక్షించడంలో వైఫల్యం చెందిందన్నారు. అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఎం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ సందర్భంగా సీపీఎం తిరుపతి రూరల్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సీపీఎం తిరుపతి రూరల్ కార్యదర్శిగా కే.సుమన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరితో పాటు సభ్యులుగా జి.చిన్నబాబు, ప్రకాష్ ,బాలాజీ, భాను, శ్రీనివాసులు,కృష్ణ, భాస్కర్, రాజశేఖర్ పౌర్ణమి తదిరులను ఎన్నుకున్నారు.

స్థాయిని మరిచి మాట్లాడితే సహించం: టిడిపి

విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని పెళ్లకూరు గ్రామంలో సీనియర్ టిడిపి నాయకుడు మాజీ ఆయకట్టు ప్రెసిడెంట్ పేరం.రమేష్ నాయుడు ఇంటి వద్ద ఆదివారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా శుక్రవారం మాజీ ఎం డి సి సి బి చైర్మన్ కానీరెడ్డి సత్యనారాయణరెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడిన మాటలపై టిడిపి నాయకులు తనదైన శైలిలో ఘాటుగా విమర్శలు చేశారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి మాట్లాడుచూ దో పిడికి అలవాటు పడిన కామిరెడ్డి ప్రస్తుతం ఏంచేస్తున్నాడు ఆయనకే అర్థం కావడం లేదు, ఒకప్పుడు వాహనాల ద్వారా ప్రతి గ్రామానికి మద్యాన్ని తరలించి బెల్ట్ షాపులు నిర్వహించిన ఈ పెద్దమనిషి నీతులు వర్ణించడం దెయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందన్నాడు.2014 సంవత్సరం తర్వాత మహిళామూర్తుల సంక్షేమం వారి కుటుంబం సుభిక్షంగా ఉండాలని వైన్ షాపుల దూలకే వెళ్ళను అని శబ్దం చేసి ప్రస్తుతం బెల్ట్ షాపులు నడపడం సిగ్గచేటని ,ఎవరికో వచ్చిన షాపును అడ్డం పెట్టుకొని వక్రంగా మాట్లాడడం నీ స్థాయికి తగదనిఎద్దేవ చేశాడు. తదనంతరం మండల ప్రధాన కార్యదర్శి దేవరెడ్డి నాగేందర్ రెడ్డి,కందమూరి.శివకుమార్, చైతన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వంలో వ్యక్తిగతంగా నువ్వు దుర్మార్గుడు వైనందువల్ల నాలుగు సంవత్సరాలు సంజీవయ్య నిన్ను వెలివేసాడని ఎలక్షన్ ముందు ఒక సంవత్సరం నీకు అవకాశం ఇస్తే నువ్వు చేసిన పాపాల అన్నీ ఇన్ని కాదు,40 డాక్టర్లతో జెసిపి తో ఆనకట్ట మట్టిని తరలించిన ఘనత నీదేనని, ఎస్టి కులానికి చెందిన పుల్లూరు పెద వెంకటయ్య పొలాన్ని ఆక్రమించుకుని నాదంటూ చెప్పుకొనుట సిగ్గుచేటని గత 15 సంవత్సరాలుగా చిల్లకూరు గ్రామంలో నీవల్లే ప్రశాంతత కోల్పోయి గొడవలకు నిలయం అయిందని ,సామాన్య ప్రజలు సైతం చర్చించుకుంటున్నారు, ఇక సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడే అర్హత నీకు లేదని టిడిపి నాయకులు గట్టిగా విమర్శించడం జరిగింది. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలు కూడా కాలేదు ఒకేసారి అన్ని పథకాలు అమలు చేయడం సాధ్యం కాదని ఒక్కొక్క పథకం ఒక సంవత్సరం లోపల విడుదల చేస్తామని ఇప్పటికే పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచడం జరిగింది. దీపం2 పథకం కింద సిలిండర్ ఇవ్వడం జరిగింది. మద్యం నాసిరకం కాకుండా మేలరకం అందించడం జరుగుతుంది. ఇలా ఒక్కొక్క పథకం చేయడం మా నాయకుడు లక్ష్మణ్ని టిడిపి నాయకులు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, రాకేష్ రెడ్డి, లోకేష్ నాయుడు, వేణు రెడ్డి, చింతపూడి. మునేష్ పాల్గొన్నారు.

అభిమాన సహచరుని కోల్పోవడం బాధాకరం
ఎంకెఆర్ ఆర్, ఇఎస్ఆర్.

విశాలాంధ్ర - చంద్రగిరి: తమ అభిమాన సహచరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడుని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మొక్కల కుమార రాజారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివ కోటీశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యం కారణంగా ఆకస్మికంగా మృతి చెందటాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామని వారు పేర్కొన్నారు. ఆయన మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలక నాయకులుగా కొనసాగుతున్న తాము నారా రామ్మూర్తి నాయుడు కృషి పట్టుదలతో వాటిని ముందుకు నడుపుతున్న ఆయన వెనకంజే ఉంటూ పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న విశేష కృషికి తోడ్పాటు అందించామన్నారు. రామ్మూర్తి నాయుడు 1994-1999 కాలంలో ఎమ్మెల్యేగా చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాడన్నారు. పట్టణంలోని ప్రఖ్యాతిగాంచిన శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయానికి ట్రస్ట్ ఏర్పాటుచేసి ప్రప్రథమంగా ఆలయ అభివృద్ధికి బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తాగునీటి సౌకర్యం కల్పించడానికి ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పార్టీలకతీతంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఆయన కృషి చేశారన్నారు. నారా రామ్మూర్తి నాయుడుతో వారు పాలుపంచుకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి ఇటు పార్టీకి అటు నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఆయన స్వగ్రామం నారావారిపల్లెలోని ఆయన తల్లిదండ్రులు సమాధి పక్కనే అంత్యక్రియలు జరగటం ఆయన పూర్వజన్మ సుకృతమన్నారు. నారారామ్మూర్తి నాయుడు మంచితనం కారణంగానే ఆదివారం నారావారిపల్లెలో పల్లిలో అశేష జనం హాజరై ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించిన ఆయన అంత్యక్రియలలో పాల్గొని అభిమానాన్ని చాటుకున్నట్లు పేర్కొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- చిట్టమూరు: మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు సన్నారెడ్డి విజయలక్ష్మమ్మ అధ్యక్షతన మండల ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మనోహర్ గౌడ్ మాట్లాడుతూ వైద్యశాఖ, త్రాగునీరు శాఖ అధికారులు ఈ వర్షాకాలం సీజన్లో గ్రామాల్లో ప్రజల మధ్య ఉండి వారికి సేవలు అందించాలని అదేవిధంగా ప్రతి సర్పంచ్,కార్యదర్శి గ్రామాల్లో తప్పనిసరిగా క్లోరినేషన్ చేసి పారిశుధ్యం పాటించాలని తెలిపారు.ఈ సమావేశానికి హాజరైన అధికారులు అందరూ నివేదిక చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బద్దిగ వెంకటరమణయ్య,ఒడ్డిపటిసి చిప్పల వెంకటయ్య మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే మస్తాన్ ఎంపీటీసీలు,సర్పంచ్లు పాల్గొన్నారు.

కాదలూరులో బెల్ట్ షాపుపై దాడి
బెల్ట్ షాప్ నిర్వాహకుడు అరెస్టు

విశాలాంధ్ర-తడ : మండల పరిధిలోని కాదలూరులో గ్రామం లో బెల్ట్ షాప్ పై దాడులు నిర్వహించగా 30మద్యం బాటిళ్లు పట్టుబడగా బెల్ట్ షాప్ నిర్వాహకుడు అరెస్ట్ అయ్యారు. సూళ్లూరుపేట ఎక్సైజ్ సీఐ సురేంద్రబాబు వారి సిబ్బంది ఆదివారం మధ్యాహ్నం కాదలూరు గ్రామంలో బెల్ట్ షాప్ లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడం ప్రోహిబిషన్ అధికారులు గ్రామం లో ఆకస్మిక దాడులు చేపట్టగా ఓ ఇంటిలో 30 మద్యం బాటిళ్లు వున్నట్లు గుర్తించి నిర్వాహకుడిని అదుపులో తీసుకున్నట్లు ప్రోహిబిషన్ సీఐ తెలిపారు. .గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నారా రామ్మూర్తి నాయుడు పార్థివ దేహానికి

నివాళుకులర్పించిన మంద కృష్ణ మాదిగ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, టాలీవుడ్ నటుడు నారా రోహిత్ తండ్రి నారా రామమూర్తి నాయుడు పార్టీవదేహానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నివాళులు అర్పించారు. చంద్రబాబు, లోకేష్, నారా రోహిత్, మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేసారు. తన మూలాలు మరిచిపోకుండా డప్పు కొట్టి, తమ మాదిగ కుల వృత్తి గౌరవాన్ని చాటి నారావారిపల్లిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వగృహం నుండి ప్రారంభమైన మాదిగల మహా పాదయాత్ర సందర్భంగా సాధరంగా ఆహ్వానించి తన ఇంటిలోకి తీసుకెళ్లి తన తల్లి, తన అన్న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వర్గీకరణ డిమాండ్ గురించి చెప్పి, అన్నిరకా లుగా సహాయ సహకారాలు అందించిన అప్పటి చంద్రగిరి శాసనసభ్యులు రామమూర్తి నాయుడు కు డప్పు కొట్టి ఆయన ఘన నివాళులు అర్పించారు. స్వర్గీయ నారా రామమూర్తి నాయుడు అందిదించిన సహాయ సహకారాలను ఇప్పటికీ మర్చిపోలేమ న్నారు. నారా రామూర్తి నాయుడు మరణం నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటన్నారు.

నారా రామ్మూర్తి నాయుడు మృతికి పోతుగుంట విజయబాబు నివాళులు

విశాలాంధ్ర-పుత్తూరు : ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు నివాళులర్పించారు. స్థానిక ఎంబీ రోడ్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యేగా కాణిపాకం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అలాగే తన రాజకీయ ఎదుగుదలకు ఎంతో సహకరించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవినాయుడు, దనపాల్, పాండురంగయ్య,హెచ్ సుబ్రమణ్యం,కుమార్ రెడ్డి, రవి యాదవ్, అరవ ప్రకాష్, పోతుగుంటరవిచంద్ర బాబు,శేఖర్ రెడ్డి,సారథి,పోతుగుంట రమేష్ పాల్గొన్నారు.

బోయకొండ ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

- అమ్మవారికి కార్తీకం పూజలు

విశాలాంధ్ర- చౌడేపల్లి : శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది ఆదివారం కొండ దినం కావడంతో రాష్ట్రం నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటకలో నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితులు గంగమ్మకు అభిషేకము అనంతరం విశేష అలంకరణ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కార్తీకమాసం సందర్భంగా బోయకొండ గంగమ్మకు విశేష పూజలు జరిగాయి. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు: డా. విఆర్ రాసాని

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఘనంగా ప్రజాకళావేదిక కవిసమ్మేళనం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ఆధునిక సాంకేతిక యుగంలో యువతకు పుస్తక ప్రాశస్త్యం చాటిచెప్పడానికి మరో గ్రంథాలయోద్యమం రావాల్సిన అవసరం ఎంతైనా వుందని ప్రముఖ సాహితీవేత్త, ఏపి సాహిత్య అకాడమీ పూర్వ సభ్యులు డా. వి.ఆర్. రాసాని అన్నారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుపతి ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో "ప్రజా కళావేదిక" ఆధ్వర్యంలో ఘనంగా కవిసమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు జిరసం ప్రధానకార్యదర్శి మన్నవ గంగాధర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ప్రజా కళావేదిక వ్యవస్థాపక ఛైర్మన్ అరవ జయపాల్, శాఖా గ్రంథాలయాధికారి జె. శివప్రసాద్ కలిసి చక్కగా నిర్వహించారు. సభకు ముఖ్య అతిధులుగా ప్రముఖ నవలాకారుడు, కథారచయిత డా. రాసాని, ఏపి గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, రచయిత్రి డా. కృష్ణవేణి, ఎంఇఓ హేమామాలిని పాల్గొని ప్రసంగించారు. విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, ఆలోచనా పరిధిని విస్తృతం చేసుకోవడానికి పుస్తకాలు దోహదపడ తాయన్నారు. ఉన్నత వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవడానికి, మనిషికి ఎన్నో మార్గాలున్నాయన్నారు. అన్నింటిలోకెల్లా అత్యుత్తమమైనది పుస్తక పఠనమేనన్నారు. పుస్తకాల ఆలయమైన గ్రంథాలయాలు ఆ గ్రంథాలయాల పండుగైన గ్రంథాలయ వారోత్సవాల గురించి నేటితరం తెలుసుకోవాలన్నారు. అలరించిన కవిసమ్మేళనం : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనం అందరినీ అలరించింది. ఈ సందర్భంగా పలువురు ఆలపించిన కవితాగానం, జానపదం ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమం ఆసాంతం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ఈ కవిసమ్మేళనంలో కవులు, కళాకారులు సురేంద్ర రొద్ద, నెమిలేటి కిట్టన్న, పేరూరు బాలసుబ్రమణ్యం, డా. కొత్వాలు అమరేంద్ర, యువశ్రీ మురళి, రాళ్లపల్లి రజని, బెజవాడ నాగమణి, రుక్మిణి రెడ్డి, మునిరత్నం, సుమతి, లింగుట్ల వెంకటేశ్వర్లు, గోపాల్, ఆర్టీసి సుబ్రమణ్యం, జివిస్ ప్రసాద్, డా. యామిని పుట్టా, డా. ఆశి రమణమ్మ, రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర - గుడిపాల : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో కలిసి జరిపిన దాడులలో రాసిన పల్లి గ్రామం అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం చేసిన మెరుపుదాడుల్లో 1500 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ తెలిపారు, నాటు సారా, కర్ణాటక మద్యం, గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఈ మెరుపు దాడులు కొనసాగిస్తున్నామని గుడిపాల ఎస్సై రామ్మోహన్ వెల్లడించారు, పదేపదే హెచ్చరిస్తున్నా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నటువంటి వారిపై చట్టపరంగా కేసు నమోదు చేసి అవసరమైతే పీడియాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు, కావున ప్రజల అప్రమత్తమై ఇటువంటి ఆసాంఘిక కార్యక్రమాలను మా దృష్టికి తీసుకొచ్చిన వాటిని గోప్యంగా వ్యవహరిస్తామని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సి.ఆర్ రెడ్డి ఆసరా పథకం ద్వారా డాక్టర్ జనార్ధన్ రెడ్డి,డాక్టర్ రోహిణిల ఆర్థిక సహకారంతో 20 మంది వృద్ధులకు నెలకు సరిపడా సరుకులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు శ్రీకి రెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల నుంచి ప్రతినెల మూడవ ఆదివారం క్రమం తప్పకుండా ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారమందిస్తూ, ప్రోత్సహిస్తున్న డాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణికి ధన్యవాదాలు తెలియజశారు. ఈ కార్యక్రమంలో మండి శ్రీనివాసులు రెడ్డి, దేశి రెడ్డి ప్రజెంద్ర రెడ్డి, ఎరమాక కృష్ణారెడ్డి, కిషోర్ రెడ్డి, లక్కు కృష్ణారెడ్డి, హరనాద్ రెడ్డి పాల్గొన్నారు.

టోటల్ స్టేషన్ పైన వర్క్ షాప్

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : శ్రీ శిరిడి సాయి ఇంజనీరింగ్ అకాడమీ తిరుపతిలో టోటల్ స్టేషన్ పైన వర్క్ షాప్ నిర్వహించారు ఇందులో భాగంగా టోటల్ స్టేషన్ పైన ఉన్న జాబ్ అవకాశాలు గురించి ఇన్స్ట్రక్షన్ డైరెక్టర్ ఈ నరసింహులు స్పష్టంగా వివరించారు సర్టిఫికేషన్ కోర్సెస్ ఇన్ టోటల్ స్టేషన్ ఆటో కేడ్ ఫర్ డిప్లమా స్టూడెంట్స్ కి ప్రొవైడ్ చేస్తున్నాము విత్ రీజనబుల్ కాస్ట్ గెస్ట్ రవిచంద్ర టోటల్ స్టేషన్ ఎక్స్పర్ట్ మాట్లాడుతూ టోటల్ స్టేషన్ పైన జాబ్ ఆపర్చునిటీస్ గురించి వివరించారు సర్టిఫికేషన్ కోర్సెస్ వన్ మంత్ త్రీ మంత్స్ సిక్స్ మంత్స్ ప్రొవైడ్ చేస్తున్నాము కోర్సెస్ కంప్లీట్ అయిన తర్వాత సర్టిఫికెట్ తో పాటు 100శాతం ప్లేస్‌మెంట్ ఇస్తామని తెలిపారు.

దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనము నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంఘం డైరీ మాధవ రెడ్డి దాతృత్వంలో దివ్యాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేవివి.అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన స్నేహితుడు మాధవ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. జే.వి.వి గత15 నెలలుగా విభిన్న ప్రతిభావంతులైనటు వంటి వారందరికీ ప్రతి నెల మూడవ ఆదివారం కూరగాయలు గుడ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం మా జేవివికి ఎంతో సంతృప్తినిఇస్తుందని వికలాంగులు అందరూ కూడా మీకు తెలిసిన చేతివృత్తులను ఎంచుకొని తద్వారా మీ ఆదాయాన్ని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. మీకు అవసరం అయితే జనవిజ్ఞాన వేదిక అండగా ఉండి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, గుర్రం విజయ్ బాబు, సుమన్ రెడ్డి, ఇబ్రహీం, జానా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లిలో తన చిన్నాన్న నారా రామ్మూర్తి నాయుడు అంత్యక్రియల్లో పాల్గొనడానికి ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కలిశారు. విజయవాడ నుంచి రేణిగుంటకు విమానంలో చేరుకున్న ఆయనను ఎయిర్ పోర్టులో కలిసి స్వాగతం పలికారు. తర్వాత లేకేష్ బాబుతో కలిసి సుధీర్ రెడ్డి రామ్మూర్తి నాయుడు అంత్యక్రియల్లో పాల్గొనడానికి నారావారిపల్లికి బయలుదేరారు.

నేడు సెయింట్ కనకదాశ జయంతి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం సెయింట్ కనకదాస జయింతి వేడుకలను జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. సోమవారం ఉదయం 9 గం.లకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సచివాలయంలోని పాత గ్రీవిన్స్ హాల్ నందు సెయింట్ కనకదాస జయింతి అధికారిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టంకార్యక్రమం ను సోమవారం ఉదయం 9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

18న అన్ని సచివాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తాం

సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సిపిఐ సూళ్లూరుపేట నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో తొండ రమణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యావత్ప్రజానీకం పోరాటాలకు సన్నదం కావాలని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే విద్యుత్ చార్జీల పెంపుదల స్మార్ట్ మీటర్ల ఏర్పాటు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ. రాష్ట్రంలో శరవేగంగా అమలవుతున్నాయని అలాగే ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలుపరిచేందుకు చంద్రబాబు ప్రభుత్వం సిద్ధం కావడంలేదని జగనన్న కాలనీలలో అర్బన్ ప్రాంతాలలో ఇచ్చిన ఒక సెంటు భూమిని రెండు సెంట్లుకు గ్రామీణ ప్రాంతాల్లో ఇచ్చిన ఒకటిన్నర సెంటు భూమిని మూడు సెంట్లుకు మారుస్తామన్న హామీని వెంటనే అమలు పరచాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18న అన్ని సచివాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలాగే దేశంలో 500 జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ధర్నా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ 26వ తేదీన జరిగే తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా ప్రజానీకం పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎస్ ఈ జడ్ ప్రాంతంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, తదునుగుణంగా యూనియన్ నిర్మాణం పై చర్చించడం జరిగింది. సమావేశంలో సిపిఐ సూళ్లూరుపేట నియోజకవర్గం కార్యదర్శి సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ శ్రీరాములు రమణయ్య పార్థసారథి రమణయ్య, నాగేంద్రబాబు కే.శ్రీనివాసులు వినోద్ ఆనంద్ బాలు మరియు సిపిఐ ఏఐటియుసి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ సీపీ రాధాకృష్ణకు ఘన స్వాగతం పలికి కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న తెలంగాణ, ఝూర?ండ్, పుదిచ్చేరి రాష్టాల గవర్నరు సిపీ రాధాకృష్ణన్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఘన స్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వర స్వామివారి శేషవస్త్రం కప్పి, దేవస్థానం తీర్థప్రసాదాలు, చిత్ర పటాన్ని అందించారు. గవర్నరుతో విఐపి లాంచ్‌లో కోలా ఆనంద్ ఆత్మతీయ పలకరింపు చేసుకున్నారు. ఈ స్వాగత కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు సజ్జల హరీష్, పట్టణ యువమెర్చా ప్రధాన కార్యదర్శి రాఘవనాయుడు, కుప్పం హరీష్ రెడ్డి, సురా బిందు కుమార్, సింగమాల గిరిధర్ సాయి, సిద్దూ, నాని, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర-చిత్తూరు: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు పార్టీకి అంకితభావంతో పనిచేయడంతో పాటు. ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేసి వారి హృదయాలలో జరగని ముద్ర వేసిన ఓ మాస్ నాయకుడిని కోల్పోయామంటూ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన అంత్యక్రియలను ఆదివారం, తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో నిర్వహించారు. అంతకు ముందు ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామమైన నారావారిపల్లెలో ఉంచిన రామమూర్తి నాయుడి పార్థివ దేహానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పుష్పగుచ్ఛాన్ని సమర్పించి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1994 లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. రామమూర్తి నాయుడు చేసిన మంచి పనులను మరువలేని నియోజకవర్గ ప్రజలు.., ఆయన భౌతిక కాయాన్ని చూసేందుకు తండోపతండాలుగా రావడం చూస్తుంటే, రామమూర్తి నాయుడు ఎంత గొప్ప నాయకుడో అవగతం అవుతోందని తెలిపారు. ఆయన మృతి నియోజకవర్గానికి తీరని లోటన్నారు. రామమూర్తి నాయుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్ మనోహర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి మాజీ మండలాధ్యక్షుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు, చిత్తూరు పార్లమెంటు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, టిడిపి యాదవ సాధికార జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, నాయకులు అఖిల్ తదితరులు ఉన్నారు.

తెలుగు గంగ నీటి విడుదల

విశాలాంధ్ర-వెంకటగిరి: డక్కిలి మండలం, పలుగోడు గ్రామ పంచాయతి నాగులపాడు రోడ్డు నందు గల తెలుగుగంగ కాలువ 4 బ్రాంచ్ వద్ద వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పూజలు నిర్వహించి తర్వాత రైతుల కోసం నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డక్కిలి మండల అధ్యక్షులు, అధికారులు, స్థానిక నాయకులు, రైతులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.